మహిళల్లో అక్షరాస్యత పెరగాలి

శ్రీకాకుళం అర్బన్ : మహిళల అక్షరాస్యతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా పిలుపునిచ్చారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యాన జిల్లాస్థాయి ఉల్లాస్ రెండో విడత శిక్షణా కార్యక్రమాన్ని నగరంలోని డిఎల్‌ఆర్‌సి భవనంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని సూచించారు. వయోజన విద్య ఉప సంచాలకులు ముద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు.

ఆమాత్రం అవగాహన లేదా..?

- రెవెన్యూ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- కోరాడ విఆర్‌ఒ సస్పెన్షన్, మర్రిపాడు విఆర్‌ఒ షోకాజ్ నోటీసులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - టెక్కలి

రెవెన్యూ శాఖలో పనిచేస్తూ భూములకు సంబంధించిన సమగ్ర సమాచారం, కనీస అవగాహన లేకపోతే ఎలా అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ల్యాండ్ బ్యాంకు అంశంలో భాగంగా భూముల వివరాలను తెలుసుకునే క్రమంలో కొంతమంది రెవెన్యూ అధికారులకు అవగాహన లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. జమాబందీ, గుడికట్టు తదితర ఆడంగల్ వివరాలపై పూర్తి ఆవగాహన ఉన్నప్పుడే భూముల వివరాలపై స్పష్టత ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అంశాలపై సిబ్బందికి కనీస ఆవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ, ఇతర భూముల వివరాలపై అవగాహన లేని హిరమండలం మండలం కోరాడ విఆర్‌ఒ రూపవతిని సస్పెండ్ చేయాలని, సంతబొమ్మాళి మండలం మర్రిపాడు విఆర్‌ఒ కామేశ్వరరావుకి షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఎటువంటి ఆక్రమణలు లేకుండా ఆయా భూములన్నీ రెవెన్యూ శాఖ పరిధిలో ఉండాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విఆర్‌ఒలు తమ బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు రశీదులు ఇవ్వాలని, అర్జీలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. అర్జీదారుల ఫోన్ నంబర్లను సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ వివరాలపై సమీక్షించారు.

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ సమావేశానికి విఆర్‌ఒలు గైర్హాజరు కావడం, సెలవులు పెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ-ఆఫీస్ నిర్వహణపై అవగాహన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు, కెఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, లావణ్య, టెక్కలి, పలాస ఆర్‌డిఒలు ఎం.కృష్ణమూర్తి, వెంకటేష్, తహశీల్దార్లు దిలీప్ చక్రవర్తి, అప్పలరాజు, సోమేశ్వరరావు, డిటిలు, ఆర్‌ఐలు, సర్వేయర్లు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

డిసిసిబి వద్ద ధర్నా చేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

డిసిసిబి వద్ద పిఎసిఎస్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రాథమిక సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సమస్యలను వచ్చే నెల పదో తేదీ లోగా పరిష్కరించకుంటే సమ్మె తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబుచ్చి రంగనాథ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన పిఎసిఎస్ ఉద్యోగులు నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎసిఎస్‌ల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 2019 పిఆర్‌సి అమలు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ జిఒ ఇవ్వాలని, రిటైర్ అయిన ఉద్యోగికి గ్రాట్యుటీ రూ.20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘ ఉద్యోగులకు జిఒ నంబరు 36ను అనుసరించి హెచ్‌ఆర్ పాలసీతో కూడిన పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై గత ప్రభుత్వాన్ని పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని, నాడు జిఒ ఇచ్చిన ప్రభుత్వమే నేడు అధికారంలో ఉన్నందున అమలు చేయాలని కోరారు. ఈ సమస్యపై ఇప్పటికే రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడికి విన్నవించుకున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. సహకార శాఖ కమిషనర్ ఎ.బాబు కంప్యూటరీకరణలో భాగంగా డిసిటి, ప్రీ మైగ్రేషన్ చేస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆదేశాల మేరకు రాత్రింబవళ్లు పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా పూర్తి చేశామని, ఇచ్చిన హామీ నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదని విమర్శించారు. సహకార సంఘాలను ఆదాయ పన్ను పరిధి నుంచి తప్పించాలని కోరారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం డిసిసిబి సిఇఒ డి.వరప్రసాదరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లోలుగు మోహనరావు, ప్రధాన కార్యదర్శి బి.రామారావు, ఉప ప్రధాన కార్యదర్శి ఎ.పాపినాయుడు, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, కన్వీనర్ బి.సన్యాసిరావు, ఉపాధ్యక్షులు ఎ.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

ఎల్ఐసి పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎల్ఐసిలో పనిచేసిన ఉద్యోగుల ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ అప్‌డేట్, క్యాష్ మెడికల్ బెనిఫిట్ తదితర సమస్యలను యాజమాన్యం పరిష్కరించకుండా కొన్నేళ్లుగా తాత్సారం చేస్తోందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఐసిఆర్ఇఎ) శ్రీకాకుళం బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.నారాయణ, ఎం.ఆదినారాయణ మూర్తి విమర్శించారు. సమస్యల పరిష్కారం కోరుతూ నగరంలోని ఎల్ఐసి శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఐసిఆర్ఇఎ ఆధ్వర్యాన పెన్షనర్లు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ అప్‌డేషన్ చేపట్టకపోవడం వల్ల పెన్షన్‌దారులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1986కు ముందు రిటైర్ అయిన ఉద్యోగుల ఎక్స్‌గ్రేషియో పెంచాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. ఏజెంట్లకు వ్యతిరేకంగా ఉన్న ఐఆర్‌డిఎ నిబంధనలను తొలగించాలన్నారు. ఏజెంట్ల కమిషన్ కుదింపు వంటి చర్యలు ఎల్ఐసిని నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని చెప్పారు. పాలసీ సరెండర్ పీరియడ్ ఏడాదికి తగ్గింపు, ప్రాఫిట్ పార్టిసిపేటింగ్ పాలసీల కుదింపు వంటి చర్యలను తప్పుపట్టారు. ధర్నాకు ఐసిఇయు తరుపున మెట్ట మధుసూదనరావు, జి.శ్రీరామ్మూర్తి, ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ తరుపున జిల్లా అధ్యక్షులు డోల తారక రామారావు, సీనియర్ నాయకులు డి.వి నరసింహారావు, క్లాస్ వన్ ఆఫీసర్స్ ఫెడరేషన్ తరుపున శ్రీలక్ష్మి సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు వి.జి.కె మూర్తి, ఎం.ప్రభాకరరావు, బి.శివాజీ, డి.అచ్యుతరావు, ఐ.వెంకటేశ్వరరావు, కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

రథసప్తమికి పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో వచ్చే నెలలో రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సామాన్యుల దర్శనానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆలయ అధికారులతో కలిసి వాహనాల పార్కింగ్, యాత్రికులు వెళ్లే దర్శనం మార్గాలు, బందోబస్తు, భద్రత, క్యూలైన్ల మళ్లింపు, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను శుక్రవారం పరిశీలించారు. 80 అడుగల రహదారి కూడలి వద్ద నుంచి వాహనాల మళ్లింపునకు తీసుకోవాల్సిన చర్యలు, వాహనాల పార్కింగ్ నిమిత్తం నిర్దిష్టమైన స్థలాలు, ఆలయానికి వెళ్లే మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, దర్శన మార్గాలను పరిశీలించి మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందుల్లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయించి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉచిత దర్శనం మార్గంలో యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున క్యూలైన్ మేనేజ్‌మెంట్ క్రమపద్ధతిలో ఉండాలన్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ముందుస్తుగా, ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి కె.వి రమణ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాద్, ఆలయ ఇఒ భద్రాజీ, డిఎస్‌పి వివేకానంద్, సిఐలు ఇమ్మన్యూల్‌రాజు, పైడిపునాయుడు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్టు

- వారిపై 2016-24 కాలంలో 32 కేసులు నమోదు
- నిందితులపై కెడి షీట్లు తెరుస్తాం
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

చైన్ స్నాచింగ్‌లు, పలు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి వెల్లడించారు. ఈ కేసులో ఎ-1 నిందితునిగా ఉన్న ఒడిశా రాష్ట్రం బరంపురానికి చెందిన సుజిత్ కుమార్ పాడికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తన తండ్రి చనిపోయిన తర్వాత భార్య, పిల్లలతో వారి కన్న వారింటికి వెళ్లిపోయింది. నిందితుడు కూలి పనులు చేస్తూ బరంపురం కాళీమాత మందిరంలో ఉండేవాడు. బరంపురం గొడవల్లో ఎ-1 నిందితునిగా అరెస్టు అయి జైల్లో ఉన్న సమయంలో, ఈ కేసులో రెండో నిందితునిగా ఉన్న బరంపురం బడాబజార్‌కి చెందిన బాలకృష్ణ సాహు పరిచయమయ్యాడు. అతను జగన్నాథస్వామి గుడిలో స్వీపర్‌గా పనిచేశాడు. బెయిల్‌పై వారిద్దరూ విడుదలయ్యాక కలిసి మద్యం తాగడం, పేకాట, ఖైనీ, గుట్కా, సినిమాలు చూడడం, జల్సాగా తిరిగేవారు. కూలి పనులు చేయగా వచ్చిన డబ్బులు వ్యసనాలకు సరిపోకపోవడంతో దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించారు. ఇద్దరూ కలిసి ఒడిశా రాష్ట్రం బరంపురం, పర్లాకిమిడి, కాశీనగర్, గురండి తదితర ప్రాంతాల్లో ఒంటరి మహిళల మెడలో ఉన్న పుస్తులతాడు తెంపి దొంగిలించిన వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సా చేసేవారు. ఈ దొంగతనాలపై పర్లాకిమిడి, కాశీనగర్, గురండిలో వారిపై కేసులు ఉన్నాయి. వాటిలో అరెస్టయి జైలులో ఉన్నారు. తర్వాత 2016 నుంచి 2024 మధ్యకాలంలో వీరిపై జిల్లాలో మొత్తం 32 కేసులు నమోదయ్యాయి. కంచిలి, మందస, బారువ, నందిగాం కేసుల్లో వీరికి శిక్ష పడింది. చివరగా కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసులో జైలు నుంచి విడుదలైన అనంతరం పర్లాకిమిడి, కాశీనగర్, గురండి పిఎస్ పరిధిలో నేరాలు చేసి అరెస్టయి సుమారు ఆరు నెలలు పర్లాకిమిడి జైలులో ఉన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక కొత్తూరు, మందస, ఎచ్చెర్ల, కోటబొమ్మాళి ప్రాంతాల్లో నేరాలకు పాల్పడ్డారు. దొంగిలించిన బంగారాన్ని వారి ఇంటిలో దాచి మళ్లీ నేరాలు చేసేందుకు వస్తున్న క్రమంలో ఈనెల తొమ్మిదో తేదీన కొత్తూరు మండలం మెట్టూరు కూడలి వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మోటారు సైకిల్‌పై వెళ్తూ కొత్తూరు పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితులను విచారణ చేయగా కొత్తూరు, మందస, ఎచ్చెర్ల, కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్ల పరిధిలో వారు చేసిన నేరాలు అంగీకరించినట్లు ఎస్‌పి కెవి మహేశ్వరరెడ్డి తెలిపారు. నిందితుల నుంచి రూ.4.90 లక్షల విలువగల 7 1/3 తులాల బంగారాన్ని రికవరీ చేసినట్లు వెల్లడించారు. నిందితులు ఇద్దరిపై కెడి కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

పోలీసుల చాకచక్యం

అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లను పట్టుకోవడంలో కొత్తూరు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. కేసులను ఛేదించడంలో క్రియాశీలకంగా పనిచేశారు. కొత్తూరు సిఐ, ఎస్ఐలు చింతాడ ప్రసాద్, ఎమ్‌డి అమీర్ అలీ, కానిస్టేబుళ్లు సిహెచ్.శివప్రసాద్, పి.ప్రసన్నకుమార్, ఎస్.సంపత్ కుమార్, హోంగార్డు సంతోష్ కుమార్‌ను ఎస్‌పి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

హెల్మెట్లను అందజేస్తున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. తద్వారా ప్రమాద రహిత జిల్లాగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో పైడిభీమవరంలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో కోర్టులో పలువురు ఉద్యోగులకు న్యాయమూర్తులతో కలిసి హెల్మెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు ఆరోగ్యం, వ్యక్తిగత సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. న్యాయవాదులు, న్యాయ సిబ్బంది సంరక్షణ కోసం ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెల్మెట్లను అందజేసిన అపిటోరియా ఫార్మాకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పి.భాస్కరరావు, సిహెచ్.వివేకానంద్, శ్రీనివాస్, ఎస్ఎం ఫణికుమార్, కె.కిషోర్, ఆర్.సన్యాసినాయుడు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయసేవా సాధికార సంస్థ సభ్యులు, ఆపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు కె..నిత్యానంద రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, కె.మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గోకులాలు ప్రారంభం

ప్రజాశక్తి - రణస్థలం

మాట్లాడుతున్న జెడి రాజగోపాలరావు

జిల్లాలో నిర్మాణం పూర్తయిన గోకులాలను శుక్రవారం నుంచి మూడు రోజుల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.రాజగోపాలరావు తెలిపారు. పశు సంవర్ధకశాఖ ఎడి కార్యాలయానికి శుక్రవారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 1489 గోకులాలు మంజూరయ్యాయని, వీటిలో 602 పూర్తయ్యాయని తెలిపారు. మరో 76 మంజూరు చేయాల్సి ఉందని, మంజూరు చేసిన మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. పూర్తయిన గోకులాలు ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. నిర్మాణంలో ఉన్న వాటిని ఫిబ్రవరి నెలాఖరుకల్లా పూర్తి చేసి, వాటినీ ప్రారంభించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా రైతులు పశు పోషణపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారని, అలాంటి వారికి అండగా ఉండేందుకు ప్రభుత్వం గోకులాల పేరిట షెడ్లు నిర్మిస్తోందని తెలిపారు. దీన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట పశుసంవర్ధకశాఖ ఎడి డాక్టర్ బి.దుర్గారావు, డాక్టర్ ఎ.రామ్‌కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.

సాంకేతిక అంశాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - రణస్థలం

మాట్లాడుతున్న డ్వామా పీడీ సుధాకరరావు

మండలాల్లో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి ఉపాధి హామీ సిబ్బందికి సాంకేతిక అంశాలపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి.సుధాకరరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో రణస్థలం, లావేరు మండలాలకు చెందిన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనులు చేపట్టే సమయంలో నిర్దిష్ట కొలతల మేరకు పనులు చేయించినట్లయితే కూలీలకు గరిష్ట కూలి అందుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు కూలీలకు పని దినాలు కల్పించడం ధ్యేయంగా విధులు నిర్వహించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న వారందరికీ వంద రోజులు పని దినాలు కల్పించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ అనుబంధ పనులపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలని, అదేవిధంగా శాశ్వత వనరులు సృష్టించేందుకు అవసరమైన పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, సమన్వయం ఎంతో అవసరమన్నారు. జాబ్‌కార్డు ఉన్న వారందరూ పనులకు వచ్చే విధంగా గ్రామాల్లో సభలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసాను, జీవన భద్రతను కల్పించడమే ఉపాధి హామీ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. అనంతరం జె.ఆర్ పురంలో నిర్మిస్తున్న రహదారి పనులతో పాటు గోశాల పనులను పరిశీలించారు. సమావేశంలో లావేరు, రణస్థలం ఎపిఒలు శ్రీనివాస్ నాయుడు, శోభారాణి, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE IInd ADDL. DISTRICT JUDGE CUM MACT AT SRIKAKULAM
M.V.O.P. NO. 192/2023

BETWEEN:-
Menda Jayalalitha .....PETITIONER
AND: -
Singuru Jaya Surya & Others ....RESPONDENTS

Respondent No.2:- Singuru Bhaskara Rao S/o Late Varahanarasimhulu, 28 yrs., Kalinga by cast D.No. 1-14., Peddaveedhi, Singuru village, Ponduru Mandal, Srikakulam district. Owner of car T 11 22 AP 7313 AK (AP 39 RQ 5884)

NOTICE

Please take notice that the above petition filed by the petitioner for claiming compensation for the grevious injuries sustained to the petitioner in a motor accident occurred On 1-01-2023 you are intentionally and wilfully avoding to take court summons. Therefore you are hereby call upon on to appear before the honourable court on **5-02-2025 at 10-30 AM.** You are hereby directed to appear before the above said court personally or through your advocate without fail. Otherwise the matter will be decided in your absence.

(By order of the court)

Jallu Thirupati Rao
Jallu Someswari
Advocates for the Petitioner
Cell No. 9440149525, 8639771474

Date: 10-01-2025.,
Srikakulam

IN THE HONOURABLE COURT OF THE IInd ADDL. DISTRICT JUDGE CUM MACT AT SRIKAKULAM
M.V.O.P. NO. 229/2023

BETWEEN:-
Unkil Vennela Being minor Represented by, by her father and natural guardian Unkil Rajeswararao ....PETITIONER
AND: -
Singuru Jaya Surya & Others....RESPONDENTS

Respondent No.2:- Singuru Bhaskara Rao S/o Late Varahanarasimhulu, 28 yrs., Kalinga by cast D. No. 1-14., Peddaveedhi, Singuru village, Ponduru Mandal, Srikakulam district. Owner of car T 11 22 AP 7313 AK (AP 39 RQ 5884)

NOTICE

Please take notice that the above petition filed by the petitioner for claiming compensation for the grevious injuries sustained to the petitioner in a motor accident occurred On 1-01-2023. you are intentionally and wilfully avoding to take court summons. Therefore you are hereby call upon on to appear before the honourable court on **5-02-2025 at 10-30 AM.** You are hereby directed to appear before the above said court personally or through your advocate without fail. Otherwise the matter will be decided in your absence.

(By order of the court)

Jallu Thirupati Rao
Jallu Someswari
Advocates for the Petitioner
Cell No. 9440149525, 8639771474

Date: 10-01-2025.,
Srikakulam

మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రణస్థలం

రేఖా సంఖ్య:71/2024/బి — **టెండరు ప్రకటన** — తే.09.01.2025దీ.

మండల ప్రజా పరిషత్, రణస్థలం పరిధిలో గల 34 గ్రామ పంచాయితిలకు కావలసిన శానిటేషన్ కిట్స్ మరియు మెటీరియల్ సరఫరా చేయుటకు గాను టెండర్ ఫారం నందు తెలిపిన వివరములు ప్రాప్తికి సిలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. కావున ఆసక్తి గల అధికృత డీలర్లు మరియు ఏజెన్సీ ల నుండి ఈ క్రింది షరతులకు లోబడి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించడమైనది.

క్రమ సంఖ్య	శానిటేషన్ మేటిరీయల్ పేరు	కంపెనీ పేరు	సరఫరా చేయవలసిన సంఖ్య
1	ABT OIL-5LT cans	ISI Standard company	34
2	Safety shoes	ISI Standard company	170 pairs
3	Gum boots	ISI Standard company	170 pairs

1. టెండరు షెడ్యుల్ ఒక్కింటికి రూ.1000/-చొప్పున మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, రణస్థలం వారి పేరున డి.డి. రూపమున చెల్లించి తే.16.01.2025దీ. నుండి తే.21.01.2025దీ. వరకు కార్యాలయపు పనివేళలలో పొందవచ్చును.
2. ధరావత్తు ఇ.యం.డి. రూ.12,250/- లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, రణస్థలం వారి పేరున డి.డి. రూపమున చెల్లించి, టెండరు షెడ్యులుతో జతపరచి సమర్పించవలెను.
3. టెండరు షెడ్యులు ఫారములు తే.16.01.2025దీ. నుండి తే.21.01.2025దీ..సాయంత్రం 3.00 వరకు మండల ప్రజా పరిషత్, రణస్థలం నందు విక్రయించబడును.
4. సీలు వేసిన టెండరు కవర్లు తే.21.01.2025దీ. సాయంత్రం 3.00 వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, రణస్థలం కార్యాలయం నందు సిలు వేసిన టెండరు బాక్సు నందు మాత్రమే వేయవలెను. నిర్దేశించిన సమయం దాటిన పిదప వచ్చిన టెండర్లు స్వీకరించబడవు.
5. సీలు వేసిన టెండరు బాక్సు తెరుచుటకు గాను తే.21.01.2025దీ సాయంత్రం 4.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రణస్థలం నందు గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి చాంబరులో టెండరు దారులు లేదా వారి ఏజెంట్లు హాజరు కావలెను. హాజరైన టెండరు దారులు లేదా వారి ఏజెంట్లు వారి సమక్షములో సీల్డు టెండర్లను తెరవబడును.
6. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, రణస్థలం వారికి అధికారికముగా టెండరు పొడిగించుటకు మరియు ఏదైనా టెండరు ఎటువంటి కారణములు లేకుండా తిరస్కరించుటకుమరియు రద్దు చేయుటకు తగిన హక్కులు కలిగియుందురు.
7. టెండరు ఫారములో పేర్కొనబడిన అంశములు ఏదైనా పాటించనిచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయపు పనివేళలలో మండల ప్రజా పరిషత్, రణస్థలం నందు సంప్రదించవలెను.

సం/- యం. ఈశ్వరరావు
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, రణస్థలం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి- ఆమదాలవలస

యువతకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎపిఎల్ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు క్రీడలు నిర్వహించడం వలన ఉత్సాహం పెరుగుతుందన్నారు. ప్రతిఏడాది ఇక్కడ క్రీడలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏడాది కూడా క్రీడలను నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలని, తద్వారా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, సభ్యులు సనపల మోహన్ సురేష్, పాల్గొన్నారు.

దేహదారుఢ్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ ప్రక్రియ జిల్లాలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం పురుష అభ్యర్థులు 275 మంది దేహదారుఢ్య పరీక్షల్లో అర్హత సాధించారని ఎస్‌పి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష అభ్యర్థులకు పిఎంటి, పిఇటి పరీక్షలు ఎచ్చెర్ల ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఇతర సాంకేతిక పరిజ్ఞాన పరికరాలతో నిర్వహిస్తున్నారు. 661 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 400 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరైనట్లు ఎస్‌పి తెలిపారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

కొబ్బరిలో సస్యరక్షణకు జీవ నియంత్రణ పద్ధతులు

రణస్థలం: పంటకు హాని చేసే పురుగుల నివారణకు జీవ నియంత్రణ పద్ధతులు ఉపయోగపడతాయని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.విశాలాక్షి అన్నారు. గురువారం మండలం వెంకటరావుపేటలో నిర్వహించిన జీవ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ కొబ్బరిని ఆశించే రుగోస్ తెల్లదోమ నివారణకు 2018లో ఎంకార్సియా గడలోప్ అనే బదనికలను కొబ్బరితోటల్లో ప్రవేశపెట్టి, ఐసోరియా అనే జీవ శిలీంధ్ర నాశిని పిచికారి చేయడం వల్ల ప్రస్తుతం చాలా కొబ్బరి తోటల్లో ఇవి విస్తరించి తెల్లదోమను నివారించాయని తెలిపారు. బెంగళూరు నుంచి విచ్చేసిన శాస్త్రవేత్త డా. సెల్వరాజ్ మాట్లాడుతూ సామూహికంగా రైతులందరూ నివారణ చర్యలు చేపట్టడం వల్ల తెల్ల దోమ పురుగును అదుపులో ఉంచవచ్చని, జీవ నియంత్రణ విధానాలు పాటించాలని కోరారు. అలాగే మిత్ర పురుగులను పొలంలో వదిలే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఉద్యానవన వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. చిట్టి బాబు, కెవికె శాస్త్రవేత్త డా. అనూష కార్యక్రమంలో పాల్గొని కొబ్బరిలో వచ్చే వివిధ పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఎ.అనూష, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఐటి హెడ్ రామిరెడ్డి, డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు, ఫీల్డ్ మేనేజర్ పి.తవిటి నాయుడు, ఆర్.దేవుడుబాబు, బి.మూర్తి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేస్తున్న ఎంఇఒలు

విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ

మెళియాపుట్టి : విద్యార్థులు ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని మండల విద్యాశాఖ అధికారులు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరజాడ నందు పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్.వి.చలం సౌజన్యంతో 45 మంది విద్యార్థులకు యుటిఎఫ్‌తో రూపొందించిన మోడల్ పేపర్ పుస్తకాలను శుక్రవారం అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఎల్.వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న సిలబస్‌కు రివిజన్‌గా ఈ మోడల్ పేపరు ఎంతగానో సహకరిస్తాయన్నారు. సంక్రాంతి సెలవుల్లో వీటిని ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. ఎక్కువ మార్కులు రావడానికి సహకరిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములు, టి.గోపాలకృష్ణ, సిహెచ్ ఆదినారాయణ, కె.గణేష్ కుమార్, యతి రాజారావు, పి.రామారావు, కె.అర్జునుడు, శ్రీనివాసరావు, ఎస్.బాలరాజు, దీనబంధు, బుడ్డు, ఆర్.సింహాచలం, ఎస్.పుష్పలత, కిరణ్ కుమార్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

13న జానపద కళామేళా

వజ్రపుకొత్తూరు: ఈ నెల 13న నగరంపల్లిలో జానపద కళామేళాను ఆంధ్ర ప్రజానాట్యమండలి, గిడుగు రామ్మూర్తి కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ఎన్. చంద్రయ్య, ఎస్.మనోజ్ తెలిపారు. శుక్రవారం నగరంపల్లిలో వారు మాట్లాడుతూ కళాజాతరలో గిడుగు రామ్మూర్తి ఫౌండర్ బద్రి కూర్మారావు, ప్రముఖ సినీ, జానపద కళాకారులు కుమార్ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు జి.రమణ పాల్గొంటారని తెలిపారు. శ్రమను మర్చిపోయి సుఖమయమైన జీవితాన్ని ఆస్వాదించడానికి కళలు దోహదం చేస్తాయన్నారు. అలాంటి కళ క్రమేపి అంతరించి పోతున్నాయన్నారు. జానపద కళలకు పుట్టినిల్లు అయిన నగరంపల్లి గడ్డ కళావేదిక కానున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రామాయణం, పండరి భజన, సినీ కళాకారుడు జానపద కళాకారుడు అసిరయ్య, జముకులపాట, నాగిని, కోయిడాన్స్‌లతో పాటు గరివిడి, అనేక హాస్యాస్పదమైన కళాకారులకు నగరంపల్లి ఒక వేదిక కానుందన్నారు. ఇటువంటి కళాకారులకు పింఛన్లు మంజూరు చేసి కళాకారులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

చిన్నారుల సంక్రాంతి సందడి

పాతపట్నం : విద్యార్థులతో ఎమ్మెల్యే గోవిందరావు

జి.సిగడాం : భోగి మంట చుట్టూ డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని జాయ్‌కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లేస్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు కన్నుల పండువగా నిర్వహించారు. రంగవల్లులు, భోగి మంటలు, హరిదాసు కీర్తనలతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని గుర్తుకు తెస్తూ హరిదాసు, బొమ్మలకొలువు, చిట్టి పొట్టి రైతులు, ఎద్దులబండి, గొబ్బెమ్మలు, భోగిపళ్లు తదితర వాటితో సందడి చేశారు. వీటితో పాటు చిన్నారులు సంప్రదాయ దుస్తులు దరించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ జామి శ్రవంతి పర్యవేక్షించారు.

పాతపట్నం: కిరణ్మయి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కళాశాల యాజాన్యం, అధ్యాపకులు, విద్యార్థులతో బోగిమంటలు, రంగ వల్లులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కిరణ్మయి సంస్థల అధినేత తూలుగు తిరుపతిరావు మాస్టారు, హిరమండలం ఎంఇఒ రాంబాబు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి జోగారావు, ప్రభాకరరావు, పైల బాబ్జి, సైలాల సతీష్, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందస: సూర్యోదయ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలకరించారు. హరిదాసుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ మోణంగి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వరరావు, ధర్మారావు, కాశీ చరణ్, తులసీదాస్ , రాజారావు, ధనరాజ్ అశ్విని, మంజు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలో సన్‌రైజ్ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే భోగి మంట వేశారు. విద్యార్థులు డ్యాన్సులు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది వి.లక్ష్మీపతి, జి.తిరుపతిరావు, పి.వెంకటమూర్తి, జి.సూర్యారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక స్వర్ణ భారతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. హరిదాసు వేషధారణతో భోగి మంటలు వేసి, విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయమైన దుస్తులు ధరించి సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి, ఇన్‌ఛార్జి చాట్ల రాము, ప్రిన్సిపాల్స్ జల్లు జయప్రకాష్, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: మండలంలో నడుకుదిటిపాలెంలో ఉన్న ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూల్ చైర్మన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. భోగి మంటలను వేశారు. విద్యార్థులు ముత్యాలముగ్గులు, ముగ్గుల మధ్య గంగిరెద్దుల సందడి, హరిదాసు వేషధారణ, నృత్యప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్. ప్రసాదరావు, జె.ఆర్.పురం సిఐ అవతారం, ఎస్ఐ చిరంజీవి, ఎంఇఒ అజ్జాడ త్రినాధరావు, పిసిని జగన్నాథం నాయుడు, ముప్పిడి సురేష్, బాలి శ్రీను, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కోష్ట జంక్షన్‌లో ఉన్న నారాయణ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవింద్ ప్రారంభించారు.

శ్రీకాకుళం అర్బన్ : చిన్నారుల సంక్రాంతి సందడి

మందస : సంప్రదాయ దుస్తులతో చిన్నారులు

ఇచ్ఛాపురం : సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

పాడి రైతుల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ : గోశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- బూర్జ

పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని యుపిపేటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాడి రైతులు గోశాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయం గుర్తించిన ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ గోశాలలు ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒక్కో గోశాల నిర్మాణానికి రూ. లక్షా 50 వేలు కేటాయించిందన్నారు. పాడి రైతులు గోశాలలు ఏర్పాటు చేసుకొని పాడి పశువులను పెంచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 గోశాల (గోకులాలు)లను ప్రారంభించారు. అలాగే గ్రామ సచివాలయ సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఇటీవల మృతి చెందిన బుడుమూరు సౌజన్య జ్ఞాపకార్థం ఆమె తండ్రి విష్ణు ఏర్పాటు చేసిన మినీ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించారు. అలాగే గ్రామ దేవత గుడి వద్ద బోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పశు సంవర్ధకశాఖ జెడి రాజగోపాలం, ఎడి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, ఎపి గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ ఎ.రామకృష్ణ నాయుడు, ఎంపిడిఒ తిరుపతిరావు, తహశీల్దార్ పద్మావతి, సర్పంచ్ అమ్మాజమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీతారాంబాబు, వైస్ ఎంపిపి బి.సూర్యారావు, టిడిపి నాయకులు లంక జగన్నాథం నాయుడు, ఇన్‌ఛార్జి ఎపిఒ బి.నారాయణ మూర్తి, నీటిసంఘాల అధ్యక్షుడు రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాతపట్నం: గోకులాలు పశువుల పెంపకందారులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నంలో అక్కంద్ర ఆదినారాయణకు సంబంధించిన నాలుగు పశువుల గోకులాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న ఈ గోకులాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి.జయరాజు మాట్లాడుతూ రెండు, నాలుగు, ఆరు పశువుల గోకులాల యూనిట్లు మంజూరయ్యని, జిల్లాలో 1050 మంజూరుకాగా ఇప్పటివరకు 630 గోకులాల నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు, ఎపిఒ సురేష్, ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: బంటుపల్లి పంచాయలో ఉపాధిహామీ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తిచేసిన గోకులంను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఎన్.రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు సంపద అభివృద్ధి చెందితే పాడి పంటలు అభివృద్ధి చెంది రైతులకు లాభాదాయకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి కె.రాజగోపాలరావు, ఎడి బంటుపల్లి దుర్గారావు, ఎ.రామ్ కుమార్, ఎపిఒ శ్రీనివాసనాయుడు, కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, వెలిచేటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : గోశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- నౌపడ

కమల (ఫైల్)

సంత బొమ్మాళి మండలం నౌపడలో శతాధిక వృద్ధురాలు చెన్నూరు కమల (101) శుక్రవారం మృతి చెందింది. ఈమె భర్త చెన్నూరు నారాయణరావు ఉప్పు వ్యాపారి కాగా చాలా కాలం క్రిందట మరణించారు. ఈమె గతంలో మహిళా మండలి అధ్యక్షురాలుగా పనిచేసి ఎంతోమంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి, టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించారు. ఈమె నాలుగు తరాలు కుటుంబ సభ్యులతోనూ ముని మనుమలు, ముని మనవరాళ్లతో కలిసి జీవించారు. ఈమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు చెన్నూరు విజయ నందరాజ హెచ్ఎంగా, డిప్యూటీ డిఇఒగా పనిచేశారు. అలాగే బిగ్‌హెల్ప్ స్వచ్ఛంద సంస్థ నౌపడ ప్రాజెక్టు మేనేజర్‌గా నిరుపేద విద్యార్థుల కొరకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈమె మృతిపై గ్రామపెద్దలు, పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు.

నిప్పంటుకుని మహిళకు గాయాలు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ బరబొంతులో శుక్రవారం తెల్లవారు జామున లింగు పురం భారతి అనే మహిళకు నిప్పంటుకొని గాయాల పాలైంది. చలి తీవ్రతకు ఇంట్లో కొద్దిపాటి అగ్గిమంట వేసుకొని కుటుంబసభ్యులంతా నిద్రిస్తుండగా ఆమె పడుకున్న దుస్తులకు నిప్పంటుకొని తీవ్రగాయాలకు గురైంది. స్థానికులు వైద్యం నిమిత్తం టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చగా అక్కడ వైద్యం పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

లారీ డ్రైవర్‌కి జైలు శిక్ష

ప్రజాశక్తి- రణస్థలం

మండలం ముక్తుంపురానికి చెందిన లారీడ్రైవర్ అదపాక ఈశ్వరరావుకు ఆరునెలలు జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధించినట్లు జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 మే 18న పైడిభీమవరం ఎఐఎల్ పరిశ్రమ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రణస్థలం మండలం దేరసాం గ్రామానికి చెందిన ఎడ్ల రాము మృతి చెందారు. ఈ ప్రమాదంపై అప్పటి ఎస్ఐలు వి.బాలకృష్ణ, బి.అశోక్‌బాబు దర్యాప్తు చేశారన్నారు. ఎపిపి ఎల్.నాగభూషణరావు వాదించగా శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీకాకుళం జడ్జి భరణి సదరు ముద్దాయికి ఆరుమాసాలు జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

రామసూరి మృతికి సంతాపం

శ్రీకాకుళం: ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్‌లో డిజైనర్‌గా పనిచేస్తున్న పి.రామకృష్ణ తండ్రి రామసూరి (70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. రామసూరికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రామకృష్ణ రెండో కుమారుడు. రామసూరి మృతిపై ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, సిజిఎం వై. అచ్యుతరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబసభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పారిశ్రామిక ప్రమాదాలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలంలోని పొన్నాడలో దీపక్ మైనింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్ యూనిట్ నందు అత్యవసర ప్రమాద మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫ్యాక్టరీ డిపార్‌మెంట్, జిల్లా అగ్నిమాపక అధికారి, అగ్నిమాపకశాఖ సంయుక్తంగా అత్యవసర మాక్ డ్రిల్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రమాదాలపై అవగాహన అవసరమని, భద్రతా పరికరాలను ఉపయోగించుట, ప్రమాదకర పరిస్థితుల్లో పాటించాల్సిన పద్ధతులను మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. యూనిట్ హెడ్ మనోజ్ అడ్డాల ఏర్పాట్లను చేశారు.

నాటుబాంబు పేలి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని కోతి కోలిగాం గ్రామానికి చెందిన జనా విశ్వనాథం అనే వ్యక్తి నాటు బాంబు కడుతుండగా బుధవారం రాత్రి గాయాలయ్యాయి. పలాసలో గల ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నట్లు పాతపట్నం సిఐ రామారావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి గ్రామంలో దర్యాప్తు నిర్వహించినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. వన్యప్రాణులు వేటాడేందు కోసం నాటుబాంబులు తయారు చేస్తుండగా పేలి చేతులకు గాయాలైనట్లు తెలిపారు. విశ్వనాథంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని గొప్పిలిలో శుక్రవారం సంక్రాంతి సందర్భంగా క్రికెట్ ప్రీమియర్ లీగ్-5 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను ఎస్ఐ పి.రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మూడురోజుల పాటు కొనసాగుతుందని, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పంచాయతీ తరపున క్రికెట్ కిట్లను ఎస్ఐ రమేష్ బాబు, సర్పంచ్ పల్లి జయసుధ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ పల్లి యోగి, ఉప సర్పంచ్ భువనపాత్రో, కార్యదర్శి సుదర్శనరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హద్దు మీరితే కఠిన చర్యలు

ఎస్ఐ చిరంజీవి

రణస్థలం: సంక్రాంతి సందర్భంగా సంక్రాంతి వేడుకల్లో హద్దుమీరితే కఠిన చర్యలు తప్పవని, పండగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్. చిరంజీవి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూదం, అశ్లీల నృత్యాలు, గుండాట, కోడి పందాల నిర్వాహకులకు ఎటువంటి అనుమతులు లేవని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సంయుక్తంగా దాడులు నిర్వహించి నిర్వాహకులపై కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగలను పోలీసుల మార్గదర్శకాలను అనుసరించి వేడుకలను జరుపుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గుమికూడి కేకలు వేయడం, యువత మోటార్ వాహనాలపై ఓవర్ స్పీడ్‌తో, కోడిపుంజులతో ప్రయాణించడం, త్రిబుల్ రైడింగ్, బహిరంగ పార్టీలు నిర్వహించడం, ప్రజలు ఇబ్బందులు పడేలా డిజెలు నిర్వహించడం వంటి వాటిపై ఇప్పటికే నిఘా పెట్టామని, మద్యం సేవించి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడడం, సారా విక్రయాలు వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

లావేరు: మండలంలో తామాడ గ్రామంలో శ్రీకాకుళం పట్టణ పట్టుశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టుశాలీ నిరుపేదలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతిఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా జిల్లాలోని సురవరం, బొంతలకోడూరు, శ్రీకాకుళం పట్టణం, దేవరవలస, జాడపేట, బొంతువలస, పొందూరు మెట్ట, చంద్రయ్య పేట, బొంతువలస గ్రామాల్లో 350 మంది నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుంటుక చంద్రశేఖర్, పేకల రామకృష్ణ, తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రాజాపంతుల కృష్ణమోహన్, కోశాధికారి అల్లంశెట్టి మోహనరావు, సంఘం నాయకులు మాడుగుల బస్వరాజు, దండా హరీష్, అల్లంశెట్టి వెంకటరావు, కాపల రాము, పూంద్రు సింహాద్రప్పుడు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న సంఘ ప్రతినిధులు

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- పలాస

గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, ఇంటి పన్ను వసూళ్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని పలాస ఇన్‌ఛార్జి డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.గోపిబాల కార్యదర్శులకు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ముందుగా మండలం రెంటికోట సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటిపన్ను వసూళ్ల నిర్ణీత సమయంలో వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఆదాయ వనరులను సమకూర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, మండల పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, కార్యదర్శి సద్గుణబాబు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న గోపిబాల

తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్లు జారీ చేసిన సందర్భంగా యాత్రికుల్లో ఆరుగురు తొక్కిసలాటలో మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని టెక్కలి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పబ్లిసిటీ కోసం చేతగాని వాళ్లకు చైర్మన్ బాధ్యత ఇస్తే తిరుపతిని శవాల దిబ్బగా మార్చారని ఆరోపించారు. ఆనంద నిలయాన్ని రాజకీయ వేదికగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆడిన పాచికల ఆటలో ఆరుగురు బలవ్వగా, 49 మంది గాయాల పాలయ్యారన్నారు. యాత్రికుల చావుకు కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టాలని, టిటిడి చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మందస: వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్లు జారీ చేసిన సందర్భంగా తొక్కిసలాట వల్ల యాత్రికులు మృతి చెందడం, అనేకమంది గాయపడడం చాలా బాధాకరమని వైసిపి యువజన నాయకులు, వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్శిటీ పాలకమండలి పూర్వసభ్యులు బత్తిన లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కూటమి సర్కార్ వైఫల్యమేనని, ఈ ఘటనకు సర్కార్ బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా తిరుమల పవిత్రతను పరిరక్షించడమే కాక.. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

రాయల్ ఓక్ నూతన స్టోర్ ప్రారంభం



రాయల్ ఓక్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న విజయ్ సుబ్రమణ్యం

శ్రీకాకుళం: ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్ ఫర్నిచర్ శ్రీకాకుళంలో సింహద్వారం దగ్గర, విశాల్ మార్ట్ ఎదురుగా తమ కొత్తస్టోర్ ప్రారంభోత్సవంతో ఎపిలో కార్యకలాపాలను మరింత విస్తరించింది. ఈ స్టోర్ ప్రారంభంతో దేశంలో బ్రాండ్ స్టోర్‌ల సంఖ్య 172కు చేరింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయల్ ఓక్ ఇన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం, శ్రీకాకుళం జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, కింజరపు హరిప్రసాద్‌తో పాటు కిరణ్ ఛబారియా, రాయల్ ఓక్ ఫ్రాంఛైజ్ హెడ్ తమ్మయ్య కొటేరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందించడానికి రాయల్ ఓక్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. ఈ స్టోర్ విస్తృత శ్రేణిలో లివింగ్ రూమ్స్, బెడ్‌రూమ్స్, డైనింగ్ రూమ్స్, ఆఫీస్, ఔట్‌డోర్ సహా మరెన్నో వాటికి తగిన ఫర్నిచర్ అందిస్తుందన్నారు. విలువైన కస్టమర్లకు సరసమైన ధరలకు అత్యుత్తమ నాణ్యత గల ఫర్నిచర్‌ను అందించనున్నట్టు తెలిపారు.

వాకర్స్ గవర్నర్‌గా మురళీధర్ ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం: వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నరగా కొంక్యాన మురళీధర్ ప్రమాణ స్వీకారం శుక్రవారం చేశారు. మురళీధర్‌తో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. వాకర్స్ పూర్వ గవర్నర్ జామి నారాయణస్వామి అధ్యక్షతన జెడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభావతి మాట్లాడుతూ నడకతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, అలాగే సామాజిక సేవతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. మురళీధర్ ఈ ఏడాది గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రత్యేక అతిథి డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డాక్టర్ నాగేశ్వరరావు, ఐ.గున్నేశ్వరరావు, కర్రోతు సత్యం, ఎస్.వి.ఎం.రాజు, డి. సూర్య నారాయణమూర్తి, వి.సురేష్ బాబు మాట్లాడుతూ వాకర్స్ ఆరోగ్య సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంటారన్నారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ గవర్నర్‌గా పూర్తిస్థాయిలో లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొంక్యాన కుటుంబీకులతో వాకర్స్ పూర్వ గవర్నర్లు కె.వి.రమణమూర్తి, గుడ్ల సత్యనారాయణ, ఇందిరాప్రసాద్, గుప్తా, జోగినాయుడు, రవిశంకర్, కొంక్యాన వేణుగోపాల్, జెసిఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ జామి భీమశంకర్, మూడు జిల్లాల నుంచి వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మురళీధర్‌తో ప్రమాణం చేయిస్తున్న ప్రభావతి

పిబిసిఎల్-2లో క్రీడాకారులు పాల్గొనాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని 17వ వార్డు పరిధిలోని పూజారిపేట యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిబిసిఎల్-2 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని యువత ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పూజారిపేట యూత్ తరపున ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు క్రీడా వినోద సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయన్న విషయం అందరికీ విధితమేనన్నారు. ఈ నెల 13 వరకు పట్టణంలోని పూజారి పేటలో నున్న ఆదిత్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో పిబిసిఎల్ సెషన్-2ను ఏర్పాటు చేశామని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆర్థిక ప్రోత్సాహకాలతో పాటు జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందన్నారు. యువత ఈ పోటీల్లో నామమాత్రపు రుసుంతో క్రీడల్లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు వినోద్ 7036872472, రవి 7780375425 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రేపు జాతీయ యువజనోత్సవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వివేకానందుని జయంతిని పురస్కరించుకుని బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆధ్వర్యాన ఈ నెల 12న జాతీయ యువజనోత్సవాలను నిర్వహిస్తున్నట్టు వైసిబి డైరెక్టర్ ఎం.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎన్‌వైకె, సెట్‌శ్రీ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏటా మాదిరిగానే అనాథ బాలలకు నూతన వస్త్రాలతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడుకుదిటి ఈశ్వరరావు హాజరు కానున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

117 సవరణ ఉత్తర్వులు సరికాదు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 ఉత్తర్వులను రద్దు పేరుతో సవరణలు తీసుకురావడం అభ్యంతరకరమని ఎస్‌టియు జిల్లా ప్రదాన కార్యదర్శి గురుగుబిల్లి రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తగా తీసుకొచ్చిన సవరణ లోపభూయిష్టంగా ఉందన్నారు. 117 జిఒ వల్ల ప్రాథమిక పాఠశాలలు విచ్ఛిన్నం చేశారని, సమీప పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను తరలించి ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మార్చడం, ఫౌండేషన్ పాఠశాలలో 30 మంది విద్యార్థుల వరకూ ఒక్కరే టీచర్ కొనసాగించడం, ఉన్నతీకరణ పేరుతో ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తిగా మూసి వేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం, పీడీ పోస్టులు ఉండాలని, సెక్షన్ల వారీగా కాకుండా రోల్ ఆధారంగా ఉన్నత పాఠశాలలో పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

చిన్న కథల పోటీలో విజేత సిద్ధార్థ్

ప్రజాశక్తి- కవిటి

సిద్ధార్థ్

విద్యార్థి వికాస వాహిని విజయవాడ కేంద్రంగా 6వ ప్రపంచ తెలుగు మహాసభల రచయితల సమ్మేళనం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు చిన్నకథల పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్ధార్థ్ రాసి పంపించిన 'మూఢనమ్మకాలు' అనే కథ ప్రథమ బహుమతి సాధించింది. కవిటి మండలం విద్యార్థి రాష్ట్రస్థాయి చిన్నకథల పోటీలో ప్రథమ బహుమతి సాధించినందుకు ఎంఇఒలు ధనుంజయ మజ్జి, చిట్టిబాబు, హెచ్‌ఎం జి.శాంతి, తల్లితండ్రుల కమిటీ అధ్యక్షులు ఆర్.చిరంజీవమ్మ, గ్రామ పెద్దలు పండి సత్యనారాయణ, పాతిన చంద్రశేఖరరావు, జల్లు రవి, అరంగి వెంకటరావు, పాతిన వెంకటరావు, ఉపాధ్యాయులు అనింగి నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, సింహాచలం, అప్పలరాజు, కృష్ణ, నాగమణి, మొర్రి గోపి అభినందించారు.

రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పర్లాకిమిడి: రంగుమారిన, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గజపతి జిల్లా పర్లాకిమిడి కలెక్టర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతుసంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హెచ్చరిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోళ్లు జరగడం లేదని, వెంటనే కొనుగోళ్లు జరపాలన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని, గిడ్డంగులు లేకపోవడం వల్లనే పంట నష్టం జరిగిందన్నారు. ఇప్పటికైనా గ్రామగ్రామాన గిడ్డంగులు నిర్మించాలని, కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు.

కౌలు రైతులకు ఆన్‌లైన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత కృషక సభ (ఎఐకెఎస్) జిల్లా కార్యదర్శి ముచ్చి బంగారయ్య, సభ్యులు గోకుల బెహరా, మహిత మిషాల్ల, రైతు కూలీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రొక్కం లోకనాథం, సభ్యులు మండల దండేశ్వరరావు, అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ జిల్లా కార్యదర్శి కేదార్ సబర్, సభ్యులు సంబు సబర్, ఎఐకెఎం సభ్యులు శ్రీను బెహరా, పైల మురళి పాల్గొన్నారు.

ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

నగరంలో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు జరగనున్న ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాకుళం వచ్చిన ఆయన క్రాంతిభవన్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని నమ్మబలికి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. దేశంలో 4,28,278 మంది మహిళలపైన, 1,49,404 చిన్నపిల్లలపైన దాడులు, హత్యాచార ఘటనలు జరిగినా వాటిని నిలువరించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయడం లేదన్నారు. ఉత్తరాంధ్రకు జీవనాధారమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం, వారికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వత్తాసు పలకడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వామపక్షాల ఆధ్వర్యాన సమిష్టి పోరాటాలు తప్పవన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లాకార్యదర్శి చాపర వెంకటరమణ, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి, అరవింద్, వసంతరావు పాల్గొన్నారు.

తారురోడ్డుకు రూ.1.96 కోట్లు

తారురోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న లక్ష్మణ్, ఢిల్లీరావు

ప్రజాశక్తి- పలాస

మండలం బొడ్డపాడు గ్రామానికి తారురోడ్డు మంజూరైందని, రూ.1.96 కోట్లు వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు అన్నారు. మండలం బొడ్డపాడులో రూ.1.96 కోట్లు వ్యయంతో చేపడుతున్న తారురోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మట్టి రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తారురోడ్డు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. తారురోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శివాజీ, టిడిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

జెండాను ఆవిష్కరిస్తున్న దుర్గారావు

పలాస: రాష్ట్రంలో గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ వి.దుర్గారావు అన్నారు. మండలం పెద్ద నారాయణపురంలో శుక్రవారం జనసేన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాలా కష్టపడ్డారని ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏకకాలంలో 13,326 గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి సంక్రాంతి ముందు పల్లెపండగ కార్యక్రమంతో పవన్ కళ్యాణ్ పల్లెల్లో అభివృద్ధి పండుగ చేశారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయకేతనం ఎగిరేస్తుందన్నారు. దిలీప్ కుమార్, దేవరభద్ర రోహిత్, అంబల నరసింహ, నీలాపు కిరణ్ కుమార్, గంటా సింహాచలం, పిట్ట భానుప్రసాద్, జనసేన నాయకులు దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, తులసిరావు, కీలు సునీల్ కుమార్ వర్మ, వీరమహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెండి ఆభరణాలు అందజేత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం గ్రామదేవత శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి కమిటీసభ్యులు పోతల ఈశ్వర రెడ్డి, కుమారి దంపతులు వెండి అభరణాలు బహుకరించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈశ్వర రెడ్డి దంపతులు వెండి అభరణాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వల్లంపాటి మూర్తి, ఆసీ చిరంజీవులు రెడ్డి, దుర్గాశి పాపారావు, పిలక యాదవరావు, కాళ్ల దిలీప్‌కుమార్, చక్రవర్తి, భీష్మ, పిలక విజయ భాస్కర రెడ్డి, వల్లంపాటి శ్రీరామ్, పానిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి

కోటబొమ్మాళి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని మండల విస్తరణాధికారి జె.అనందరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, మురుగుకాలువలు శుభ్రం, ఉపాధిహామీ పనుల పరిశీలన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డి.బాలకృష్ణ, ఎన్.నరేష్, వి.రమేష్ తదితరులు ఉన్నారు.

బాల సంజీవిని కిట్లు అందజేత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

బాల సంజీవిని కిట్లు అందజేస్తున్న వరప్రసాద్

ఈదుపురం గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల వద్ద గర్భిణులకు, బాలింతలకు బాల సంజీవిని కిట్లను సర్పంచ్ నర్తు వరప్రసాదరావు, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంజీవిని కిట్లు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి దుక్క నీలాద్రి రెడ్డి, మురపాల చంద్రయ్య, అంగన్వాడీ కార్యకర్తలు ఆశి జ్యోతి, దువ్వు విమల, లత, ఉదయపురం పార్వతి పాల్గొన్నారు.

ఇందిరాప్రసాద్ సేవలు అభినందనీయం

రచ్చబండను ప్రారంభిస్తున్న ప్రభావతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

లైబ్రేరియన్‌గా ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఓవైపు సేవాభావంతో పనిచేస్తూ న్యాయవాదిగా సేవలందిస్తున్న ఇందిరాప్రసాద్ యువతకు ఆదర్శమని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఇందిరా ప్రసాద్ ఆర్థికసాయంతో నిర్మించిన రచ్చబండను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ రచ్చబండ విద్యార్థులు చదువుకునే సమయంలో సేదతీరడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వాకర్స్ సభ్యులు గుప్త, రవిశంకర్, జోగినాయుడు, ఆర్ట్స్ కలాశాల ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆమె గాంధీ మందిరాన్ని సందర్శించారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి- పాతపట్నం

సమీక్షలో మాట్లాడుతున్న జయరాజు

పశుగ్రాస పెంపకంలో నిర్దేశించిన లక్ష్యాలన్నింటిని సిబ్బంది తప్పనిసరిగా పూర్తి చేయాలని టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజు సిబ్బందిని ఆదేశించారు. పాతపట్నం ప్రాంతీయ పశువుల ఆస్పత్రిలో పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పశు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి 30 ఎకరాలు పశుగ్రాస పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఈ లక్ష్యాన్ని సిబ్బంది పూర్తిచేయాలన్నారు. పశుగ్రాస పెంపకంలో టెక్కలి డివిజన్ లక్ష్యం 530 ఎకరాలుకాగా ఇప్పటివరకు 300 ఎకరాలకు అప్లికేషన్లు సంబంధిత ఎపిఒకు అందినట్టు చెప్పారు. సమీక్ష అనంతరం తీమర గ్రామాన్ని సందర్శించి అక్కడ మొక్కజొన్న రైతులతో సై లేజ్ యూనిట్‌పై వివరించారు. ఎవరైనా అభ్యుదయ రైతు ముందుకు వస్తే సైలేజ్ యూనిట్‌ని 50శాతం రాయితీపై మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు, పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీవాణి (సీది), డాక్టర్ మౌనిక (పెదలోగిడి), పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రమేష్ నాయుడు

ప్రతి మహిళ పారిశ్రామిక శక్తిగా ఎదగాలని ఎంపిడిఒ రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన సిక్కోలు డ్వాక్రా బజార్‌ను వెలుగు ఎపిఎం గొడబ ప్రసాదరావుతో కలిసి సందర్శించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో నువ్వులరేవు గ్రామానికి చెందిన చెందిన జగన్నాథస్వామి స్వయం సహాయక సంఘం సభ్యురాలు చొంపమ్మ ఏర్పాటు చేసిన (డ్రై ఫిష్ స్టాల్) ఎండు చేపలు, నెత్తళ్ల అమ్మకాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధితో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఉద్దానం ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శనలో డిపిఎం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న హరిదాసుల కీర్తనలు

రణస్థలం: మన చిన్నతనంలో చూసిన సంక్రాంతే వేరు. భోగి మంటలు, ఇంటి ముందు అందమైన ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, బసవన్నల సన్నాయి వాయిద్యాలు, పిండి వంటలు, బంధు మిత్రులతో ముచ్చట్లు, కోడిపందేలు, పతంగుల (గాలిపటాలు)తో ఆటలు. కానీ ఇప్పుడు ఆ వైభవం అంతగా కనిపించడం లేదు. హరిదాసు కీర్తనలు ఎక్కడోతప్ప వినిపించడం లేదు. ఆ రోజుల్లో నెలరోజుల పాటు ఆయన మేలుకొలుపు పాటలతో ఊరు నిద్ర లేచేది. ఆయన కీర్తనలు లేనిదే పండగ ఉండేది కాదని ఇప్పటికీ బామ్మలు చెబుతుంటారు. భుజంపై తంబుర, చేతిలో చిడతలు, తలపై అక్షయపాత్రతో ఆయన పాడుతుంటే.. ఆ రాగాలు వింటూ ఆయన వెంట తిరిగే వాళ్లం. బాల్యంలో తెలియక ఆయనను మాట్లాడించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసేవాళ్లం. కాలం పూర్తిగా మారింది. పల్లెల్లో అక్కడక్కడా కనిపిస్తున్నా.. పట్టణాల్లో అయితే హరిదాసు పండగ రోజు మాత్రమే తిరుగుతున్నారు. కొన్నిచోట్ల ఆయన గానం చేస్తూ పోతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. దీంతో మన సంప్రదాయంలో హరిదాసులు కనుమరుగవుతున్నారు. మీ బాల్యంలో సంక్రాంతి ఎలా జరుపుకునేవారు, మీలో హరిదాసు గానం విన్నవారెందరో...

నేటి నుంచి రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలు

పలాస: పలాస క్రీడా మైదానంలో ఈనెల 11, 12 తేదీల్లో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, రాష్ట్ర పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తవిటయ్య తెలిపారు. జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని అనుసరించి వారిని జాతీయ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

సైబర్ నేరాలకు మోసపోవద్దు

టెక్కలి రూరల్ : యువత సైబర్ నేరాలకు మోసపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ రాము అన్నారు. శుక్రవారం అయోధ్యపురంలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థంతో కలిగే అనర్థాలపై వివరించారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరా వాడకంపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బగాది హరి, ప్రజలు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలో పట్టుపురం పంచాయతీల పరిధిలో ఎండపేట, పట్టుపురం తదితర గ్రామాల్లో శుక్రవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు మండల విస్తరణ అధికారి అనందరావు ఆధ్వర్యంలో కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి కాలువల్లో పూడికలను తొలగించి శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు.